క్లుప్తంగా

కరణం వెంకటేష్‌కు ఎంపీ పరామర్శ



వెంకటేష్‌తో మాట్లాడుతున్న ఎంపీ మోపిదేవి

చీరాల: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ను శనివారం హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, ఎంపీ మోపిదేవి వెంకటరమణ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

మాలకొండ ఆదాయం రూ.8,55,858

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.8,55,858 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాస రావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.29,160, తలనీలాలు రూ.27,800, ప్రత్యేక దర్శనం రూ.2,30,800, లడ్డుప్రసాదాలు రూ.2,01,560, అన్నదానం రూ.2,38,588, రూం అద్దెలు రూ.33,170 ఇలా వివిధ విరాళాలు కలిపి రూ.8,55,858 వచ్చినట్లు తెలిపారు.

ఉద్యాన పంటలకు ఊరట



ఉలవపాడులోని సపోట తోట

ఉలవపాడు: మండల పరిధిలో నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు ఉద్యాన పంటలకు ఊరటనిస్తున్నాయి. గత కొంత కాలంగా వర్షాలు లేని కారణంగా మామిడి, సపోట తోటలు బెట్టకువచ్చి ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు నీరుపెట్టాలని ఎదురుచూస్తున్న సమయంలో వర్షాలు పడడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలపరిధిలో నాలుగు రోజుల్లో కలిపి 72.9 మి.మీ వర్షపాతం నమోదైంది. మామిడి సపోట చెట్లకు ఈ వర్షం ఊపిరి పోసినట్లయింది. మామిడి, సపోట తోటల్లో నీరు కూడా నిలిచింది. దీంతో ఉద్యాన పంటకు ఉపయోగంగా ఉంటుందని రైతులు తెలిపారు.

విద్యావంతులైతే అన్ని రంగాల్లో ముందంజ

లింగసముద్రం: మహిళలు విద్యావంతులైతే అన్నిరంగాల్లో ముందుంటారని ఎంపీడీఓ శేషుబాబు అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం మండల సమాఖ్య అధ్యక్షురాలు బేరి రమణమ్మ అధ్యక్షతన నిర్వహించిన జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమానికి ఎంపీడీఓ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య నుంచి లింగసముద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. ఏపీఎం కె.సింహాద్రిరావు మాట్లాడుతూ మండలంలో ఈ నెల 25 నుంచి డిసెంబర్ 23 వరకు ప్రతి గ్రామంలో గ్రామ సంఘం మహిళల ఆధ్వర్యంలో కమిటీలు వేసి జెండర్ సమస్యలను గుర్తించడం, రంగవల్లి లాంటి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. సీసీలు నారాయణమ్మ, మాధవ్, పలనాటి శ్రీమాధవరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో లక్కీ ప్యాసింజర్ గిఫ్ట్ స్కీం

చీరాల అర్బన్: ఆర్టీసీ చీరాల డిపోలో నిర్దేశించిన రూట్లలో ప్రయాణించే ప్రయాణికులకు ఆర్టీసీ లక్కీ ప్యాసింజర్ స్కీంను ప్రవేశపెట్టినట్లు డిపో మేనేజర్ జె.శ్యామల శనివారం తెలిపారు. చీరాల నుంచి ఇంకొల్లు వయా తిమ్మసముద్రం, స్వర్ణ మీదగా వెళ్లే బస్సుల్లో ప్రయాణికులు తమ టిక్కెట్ల వెనుక పేరు, ఊరు పేరు, ఫోన్ నెంబర్‌ను రాసి బస్సులో ఏర్పాటు చేసిన గిఫ్ట్ స్కీం బాక్సుల్లో వేయాలన్నారు. ప్రతి నెల 3, 17 తేదీల్లో డ్రా తీసి బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అసాంఘిక కార్యకలాపాల కట్టడే ప్రధాన లక్ష్యం

చీరాల: అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని డీఎస్పీ పి.ప్రసాదరావు అన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని రామ్‌నగర్‌లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ పర్యవేక్షణలో ట్రైనీ డీఎస్పీ టి.విద్యశ్రీ, టూటౌన్ సీఐ సోమశేఖర్, ఒన్‌టౌన్ సీఐ పి.శేష గిరిరావు, సెబ్ సీఐ సోమయ్య, ముగ్గురు ఎస్సైలు, 70 మంది పోలీసు సిబ్బందితో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 8 ద్విచక్రవాహనాలు, నాలుగు ఆటోలు సీజ్ చేశారు. అలానే నాటు సారా తయారీకి భూమిలో ఉంచిన 150 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి నాలుగు లీటర్ల నాటుసారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలను పోలీసులకు అందించాలన్నారు.

ఒక్క సంతకంతో రైతుల జీవితాల్లో వెలుగు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మానుగుంట



భూములపై హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్

- చుక్కల, అసైన్డ్ భూముల సమస్య పరిష్కరించి సీఎం జగన్ చరిత్ర సృష్టించారు
- ఇక నుంచి చుక్కల, అసైన్డ్ భూములపై రైతులకు సర్వహక్కులు
- ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి

కందుకూరు: గతంలో ఎన్నడూ లేనివిధంగా చుక్కల భూములు సమస్యను పరిష్కరించడంతో పాటు, అసైన్డ్ భూములపై పేదలకు హక్కు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైన నిర్ణయమని, ఇటువంటి నిర్ణయంతో రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాయలయంలో శనివారం జరిగిన రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ లో ఆయన మాట్లాడారు. దేశంలో జనాభా పెరుగుతున్నా భూమి మాత్రం పెరగదని, నేడు భూమి బంగారంతో సమానమైందన్నారు. వచ్చే 15–20 ఏళ్లలో భూములకు విపరీతమైన డిమాండ్ వచ్చే అవకాశం ఉందని చెప్పారు. గతంలో అసైన్‌మెంట్ పట్టా కింద 5 ఎకరాల వ్యవసాయ భూమి, 5 సెంట్ల ఇంటి స్థలం ఇచ్చేవారని, ప్రస్తుతం భూముల లభ్యత లేకపోవడం వల్ల ఎకరా కంటే ఎక్కువ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. అదే సందర్భంలో ఇంటి స్థలాల కోసం భూములు కొనుగోలు చేసి ఇవ్వాల్సి వస్తుందని వివరించారు. అసైన్డ్ భూములు ఇచ్చినా పేదలు వారికి ఉండే ఆర్థిక ఇబ్బందులు వల్ల రూ.25 లక్షల విలువైన భూములను కూడా అసైన్డ్ భూమి కావడంతో కేవలం రూ.5లక్షలకు అమ్ముకున్న సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో అసైన్‌మెంట్ చట్టానికి కొన్ని సవరణలు చేసి అసైన్‌మెంట్ భూమి పొంది 20 ఏళ్లు దాటిన వారికి పూర్తి హక్కులు కల్పిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 5,913 మంది లబ్ధిదారులకు 7,170 ఎకరాల అసైన్డ్ భూములకు ప్రస్తుతం హక్కులు కల్పించామన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న చుక్కల భూముల సమస్యను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని, నియోజకవర్గంలో 2174 మంది రైతులకు సంబంధించి 3432 ఎకరాలను చుక్కల భూముల నుంచి తొలగించారన్నారు. ఇటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాల ద్వారా రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే చుక్కల భూములు, అసైన్డ్ భూముల సమస్యలను సబ్‌కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది త్వరితగతిన పరిష్కరించడం అభినందనీయమన్నారు. మరో పక్క రైతు భరోసా, భూపంపిణీ, సురక్ష వంటి అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా రైతులకు మేలు చేస్తున్నారన్నారు. నేడు పేద ప్రజలు తమ గుండెపై చేయి వేసుకుని నిద్రపోయే రోజులొచ్చాయని వివరించారు.

మరో నెల రోజుల్లో భారీగా భూపంపిణీ

అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం మేరకు శనివారం 19 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమి పంపిణీ చేశారు. అయితే నియోజకవర్గంలో మరికొంత మందిని ఈ భూ పంపిణీకి ఎంపిక చేశామని, అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం తరువాత మరో నెల రోజుల్లో పేదలకు భారీగా భూములు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి భూ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. చుక్కల భూముల సమస్య పరిష్కారం, అసైన్‌మెంట్ భూములపై హక్కులు కల్పించడం, భూమి కొనుగోలు, భూ పంపిణీ వంటి కార్యక్రమాలు గతంలో ఒకేసారి ఏ ముఖ్యమంత్రి చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఇటువంటి సాహోసపేతమైన నిర్ణయాలు తీసుకుందని సబ్‌కలెక్టర్ ఎస్ఎస్ శోభిక అన్నారు. తాను అధికారంలో ఉన్న కాలంలో రైతులకు మంచి చేసే ఇటువంటి పథకాలు అమలు చేయడం, వాటి ప్రత్యక్షంగా భాగస్వామిని కావడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు హక్కు పత్రాలను పంపిణీ చేశారు.

కార్తీక పౌర్ణమి స్నానాలకు తీరం సిద్ధం

- పర్యాటకులకు ప్రత్యేక ఏర్పాట్లు
- పోలీసులు, గజ ఈతగాళ్లతో బందోబస్తు



తీరాన్ని శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

చీరాల టౌన్: కార్తీక మాసంలో పౌర్ణమి సముద్ర స్నానాలకు ప్రత్యేక ఉంది. ప్రతి ఏటా పౌర్ణమి రోజున చీరాల వాడరేవు, రామాపురం, తదితర సముద్ర తీర ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలు పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేస్తారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం వరకు జరగనున్న కార్తీక పౌర్ణమి స్నానాలకు భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ప్రాధాన్యత కలిగిన చీరాల వాడరేవు తీర ప్రాంతానికి అద్దంకి, పర్చూరు, చిలకలూరిపేట, నర్సరావుపేట, తదితర నియోజకవర్గాలతో పాటుగా తెలంగాణా రాష్ట్రం నుంచి కూడా అధిక సంఖ్యలో పర్యాటకులు సముద్ర స్నానాలకు వాడరేవుకు వస్తుంటారు. వాడరేవుకు వచ్చే పర్యాటకులు జనసంచారం తక్కువగా ఉన్న ప్రదేశాల్లో స్నానం ఆచరించాలని, గుంపులుగా, లోతుకు వెళ్లకుండా స్నానాలు చేయకూడదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అలానే పుణ్యస్నానాల అనంతరం గ్రామంలోని కోదండ రామాలయంలో నిర్వహించే పూజలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలానే తీరం ఒడ్డున పర్యాటకుల కోసం వివిధ రకాల వ్యాపార దుకాణాలను ఏర్పాటు చేశారు.

తీరం ఒడ్డున ప్రత్యేక ఏర్పాట్లు..

కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాల సందర్భంగా వాడరేవు తీరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని పంచాయతీ సెక్రటరీ రామసుబ్బారారెడ్డి తెలిపారు. తీరం ఒడ్డున బ్లీచింగ్‌తో వ్యర్థాలు లేకుండా శుభ్రంగా తీరాన్ని చేయించినట్లు తెలిపారు. సముద్ర స్నానం ఆచరించిన మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలికంగా టెంట్లతో పాటుగా మంచి నీటి వసతి కల్పిస్తున్నామన్నారు. పర్యాటకులు, భక్తులకు ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు, స్నానాల గదులు, షవర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు..

సముద్ర స్నానాలకు వాడరేవు, రామాపురం తీర ప్రాంత గ్రామాల్లో డీఎస్పీ ప్రసాదరావు ఆధ్వర్యంలో ఇద్దరు ఇద్దరు సీఐలు, ఎనిమది మంది ఎస్సైలు, 150 మంది సివిల్, ఏఆర్, మెరైన్ పోలీసులతో బందోబస్తు నిర్వహించేందుకు పోలీసు ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేశారని రూరల్ ఎస్సై పీ జనార్దన్ తెలిపారు. తీరం ఒడ్డున ప్రత్యేక అవుట్ పోస్టుతో పాటుగా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించి స్నానాలు ఆచరించాలని ఎస్సై సూచించారు. వాడరేవు తీరానికి వచ్చే పర్యాటకులకు అవసరమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని పీహెచ్‌సీ వైద్యులు శ్రీదేవి తెలిపారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



జిమ్ పరికరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం

చీరాల: పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఆర్‌పీఎం హైస్కూల్‌లో లేడీస్ జిమ్ భవనం, పార్కు, ఓవీటీలో క్లోరిన్ రూమ్ పలు అభివృద్ధి పనులు ఆయన పరిశీలించారు. జిమ్‌లో పరికరాలను ఆయన పరిశీలించి అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలానే పట్టణ పరిధిలోని ఊటుకూరివారివీధిలో జరుగుతున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు, మున్సిపల్ డీఈ ఐసయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డొక్కా కొండయ్య, ఏఈ కట్టా రవి పాల్గొన్నారు.

రూ.5 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న మండలంలోని కోవూరు గ్రామానికి చెందిన గోళ్ల శేషయ్య కుటుంబానికి రూ.5 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి శేషయ్య కుటుంబ సభ్యులకు ఈ చెక్కును అందజేశారు. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసానిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా కోవూరు సర్పంచ్ అవుల మాధవరావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన గోళ్ల శేషయ్య అనారోగ్యం బారిన పడడంతో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారన్నారు. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ విలువైన సంపద



మైలవరంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మార్టూరులో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



కొడవలివారిపాలెంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

- ఘనంగా రాజ్యాంగ దినోత్సవం
- పాల్గొన్న విద్యార్థులు, పలు పోటీల నిర్వహణ

చినగంజాం/కారంచేడు/మార్టూరు/యద్దనపూడి: దేశంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం ప్రతి ఒక్కరికి విలువైందని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని పెదగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు హెచ్ఎం ఎం దేవదత్తం తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు డీ నారాయణ రెడ్డి, కే నాగరాజు, ఏ సుబ్బరాజులు, ఎన్ రమణమూర్తి, జీ హవీలా దేవి, రవిచంద్ర, పీ బ్రహ్మయ్య, ఏ వీరాచారి, ఎల్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

- కారంచేడు మండలంలోని కొడవలివారిపాలెం ఉన్నత పాఠశాల ఆవరణంలో నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఏ ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- పర్చూరులోని ఎంపీయూపీ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవంపై విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. రాజ్యాంగాన్ని ఉన్నది ఉన్నట్లుగా అమలు చేయాలని గేరాడ్స్ ఫౌండేషన్ చైర్మన్ అల్లడి కనకరత్నం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ట్రస్టీ గేరా స్వరాజ్, కెనరా బ్యాంక్ మేనేజర్ గేరా అశోక్ బాబు, తెలంగాణా గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గేరా అజీష్ తదితరులు పాల్గొన్నారు.
- మండల కేంద్రం మార్టూరు, బొబ్బేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం సాయంత్రం రాజ్యాంగ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్టూరు పాఠశాలలో ఉపాధ్యాయులు రాజ్యాంగ పీఠిక, రాజ్యాంగ సవరణలపై విద్యార్థులను గ్రూపులుగా విభజించి వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు కే గోపాలరాజు, అనంతవరం జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రాఘవరెడ్డిలను ఘనంగా సత్కరించి సన్మానించారు.

అద్దంకి రూరల్: మండలంలోని మైలవరం జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం రాజ్యాంగం ఆమోదించిన రోజును ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం నాగేశ్వరరావు అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాసులు, మంచా శ్రీనివాసరావు, వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రాభివృద్ధి



థామస్‌పేటలో ఇంటింటికి వెళ్లి మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ జైసన్‌బాబు, నాయకులు



జేసీఎస్ ఇన్‌చార్జులతో సమావేశం నిర్వహిస్తున్న చెంచురామిరెడ్డి

చీరాల: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించిందని మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు అన్నారు. శనివారం పట్టణంలోని థామస్‌పేటలో సచివాలయ పరిధిలో పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచనలతో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని ఇంటింటికి నిర్వహించారు. కార్యక్రమంలో ఇప్పటి వరకు సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను కరపత్రాలను ఇంటికి వెళ్లి ప్రజలకు అందించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల సారథిగా సీఎం వైఎస్ జగన్ పనిచేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల మేలు చేసే పలు సంక్షేమ పథకాలను అందించిందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు-2 గుంటూరు మాధవరావు, కౌన్సిలర్లు చుక్కా నాగలక్ష్మి, గోలి స్వాతి, పార్టీ నాయకులు వాసిమళ్ల వాసు, బుజ్జి, కోడూరి ప్రసాద్‌రెడ్డి, చిలుకోటి శ్రీనివాసరావు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేయటానికి సిద్ధంగా ఉన్నారు..

అద్దంకి రూరల్: జగన్‌ను మళ్లీ సీఎం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని జిల్లా జేసీఎస్ ఇన్‌చార్జి సిరిపురం చెంచురామిరెడ్డి అన్నారు. శనివారం అద్దంకి నియోజకవర్గంలో జరుగుతున్న 'వై ఏపీ నీడ్స్ జగన్'కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చెంచురామిరెడ్డి అన్ని మండలాల జేసీఎస్ ఇన్‌చార్జులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌చార్జులు ఇస్తర్ల వెంకట్రావు, పూనూరి చైతన్య కిషోర్, భవనం రాఘురామిరెడ్డి, టి. నరేష్, షేక్ మహమ్మద్ రఫీ, మన్నేవేణు తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేయాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పులి రమేష్

గుడ్లూరు: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ పులి రమేష్, జెడ్పీటీసీ కోర్నిపాటి బాపిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పులి రమేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సమావేశంలో అధికారులు తమ శాఖలకు సంబంధించిన వివరాలను ప్రజాప్రతినిధులకు వివరించారు. వ్యవసాయాధికారి రవికుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైనందున, రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలన్నారు. రైతుభరోసా కింద మండలంలోని రైతులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.3 కోట్లను వారిఖాతాల్లో జమ చేశారన్నారు. రైతులకు కావాల్సిన అన్నిరకాల ఎరువులు రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఉద్యానవనశాఖ అధికారి బ్రహ్మసాయి మాట్లాడుతూ రైతులు తాము పండించిన మిరప, జామ, మామిడి తదితర పంటలను నిల్వ చేసుకోవడానికి గుడ్లూరులో ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో రూ.15 లక్షలతో కలెక్షన్ పాయింట్ నిర్మించామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, సబ్సిడీపై రైతులకు అందిస్తామన్నారు. వైద్యాధికారి డాక్టర్ మారుతీరావు మాట్లాడుతూ వారం రోజుల నుంచి తేలకపాటి వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లు, వైద్య సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ క్లోరినేషన్ చేయించాలన్నారు. క్షయవ్యాధి నివారణకు త్వరలో పెద్దలకు వ్యాక్సినేషన్ ప్రారంభిస్తామన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. ఎంపీడీఓ రాజశేఖరరావు, ఈఓపీఆర్డీ వెంకటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు రషీద్, సీడీపీఓ విజయకుమారి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్‌శాఖ ఏఈలు ఇమ్మానియేల్, రాజశేఖర్, శ్రీనివాసరావు, ఎంఈఓ-2 గోవర్ధన్, పశువైద్యాధికారి విజయభాస్కర్, సూపర్‌వైజర్లు, నీలాంబరి, కామేశ్వరి, ఏపీఎం అశోక్, ఏపీఓ అబ్దుల్లా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళలపై హింసను విడనాడాలి

అద్దంకి/మేదరమెట్ల: మహిళా హింసను రూపుమాపాలని ఏసీ రవికుమార్ అన్నారు. జెండర్‌కు సంబంధించిన మాసోత్సవాల్లో భాగంగా వెలుగు కార్యాలయం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి జెండర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయకుండా అవగాహన కల్పించాలన్నారు. బాలికాభివృద్ధి చెందేలా చూడాలన్నారు. సీసీలు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలపై హింస లేని రాష్ట్రంగా రూపొందించాలని హెల్త్ సంస్థ కార్యదర్శి నిమ్మరాజు రామమోహన్ అన్నారు. మేదరమెట్ల హెల్త్ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ బీవీ సాగర్ పాల్గొన్నారు.

కారంచేడు: జెండర్ ఆధారిత హింసను అరికట్టేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని డాక్టర్ వైఎస్సార్ క్రాంతిపథం-వెలుగు ఏపీఎం మధుసూదనరావు అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రం కారంచేడులో ఐకేపీ కార్యాలయం నుంచి కాలువ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీలు అశోక్, వేణు, ఇస్సాక్, వీఓఏలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

విస్తారంగా వర్షాలు

- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతాంగం



కందుకూరు-ఆనందాపురం రోడ్డు ఎర్రవాగులో జోరుగా పారుతున్న వరదనీరు

కందుకూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో మూడు రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రబీ పంటల సాగుకు ఈ వర్షాలు అనుకూలంగా ఉంటాయని చెప్తున్నారు. మూడు రోజుల వ్యవధిలో కందుకూరు మండలంలో 307.4మి.మీ., వలేటివారిపాలెం 240.8మి.మి., గుడ్లూరు 300.8మి.మీలు, లింగసముద్రం 231.0మి.మీ., ఉలవపాడు 294.6మి.మి వర్షాపాతం నమోదైంది. దీంతో అటు ఉప్పుటేరు, ఇటు మన్నేరు, ఎర్రవాగు, పందివాగు వంటి వాగులకు వరదనీరు వచ్చి చేరింది. దీంతో కందుకూరు పట్టణ సమీపంలో ఎర్రవాగు మోస్తరుగా పొంది పొర్లింది. దీని వల్ల భూగర్భ జలాలు పెరిగి బోరుబావులు రీచార్జి అవుతాయని అంటున్నారు. ఇక ప్రస్తుతం పొగాకు పంట సీజన్ ముమ్మరంగా కొనసాగుతోంది.

పొగాకు సాగు చేసే రైతులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం కురిసిన వర్షాల వల్ల భూములు తడిగా మారడంతో పొగాకు సాగు జోరుగా చేపడుతున్నారు. ఒక్కసారి పొలాలు సాగుకు అనుకూలంగా మారడం, రైతులంతా ఒకేసారి సాగుకు సిద్ధమవడంతో అటు పొగాకు నారు రేట్లు పెరుగుతున్నాయని, కూలీల దొరక్క ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అదే సందర్భంలో శనగ సాగును కూడా చేపట్టేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఈ వర్షాలు మెట్టల పంటల సాగుకు అనుకూలంగా మారయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

టీఆర్ఆర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం



ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

కందుకూరు రూరల్: స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం, ఐక్యూఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 26ని పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిణామ కార్యక్రమాన్ని సింహావలోకనం చేసి రాజ్యాంగ విలువలు, లక్ష్యాల గురించి విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఏడుకొండలు నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థులంతా రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని విజ్ఞప్తి చేశారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి.రాజగోపాల్‌బాబు మాట్లాడుతూ ప్రస్తుత రాజ్యాంగ పనితీరు, పాలకుల జవాబు దారితనం, సమాఖ్యస్ఫూర్తి రాజ్యాంగంలో పొందుపరిచిన పౌరుల హక్కులు, విధులు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజనీతిశాస్త్ర అధ్యాపకులు కోటపాటి నరేష రాజా మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాలి, రాజ్యాంగంపై ప్రజల అవగాహన ఎలా ఉండాలి, ప్రతి పౌరుడు రాజ్యాంగ పరిరక్షకుడిగా ఎలా ప్రవర్తించాలనే అంశాలపై వివరించారు. కార్యక్రమంలో కళాశాలలోని అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా విజయవంతం చేయాలి

జే.పంగులూరు: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో రామాంజినేయులు అన్నారు. మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై ఎంపీడీవో రామాంజినేయులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో రామాంజినేయులు మాట్లాడుతూ వచ్చే నెల రెండో వారంలో గ్రామస్థాయిలో ఆటల పోటీలు నిర్వహించాలన్నారు.

మేదరమెట్ల (అద్దంకి రూరల్): అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మండలాభివృద్ధికి కృషిచేయాలని ఎంపీపీ ప్రసన్నకుమారి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుశీల, ఎంపీడీవో సురేష్‌కుమార్ జెడ్పీటీసీ వెంకటరమణ, పాల్గొన్నారు.

బల్లికురవ: ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకే గ్రామస్థాయి నుంచి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. శనివారం స్థానిక పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రాపై సచివాలయ సిబ్బంది, వీఆర్‌వోలు, స్కూల్ హెచ్ఎంలు, పీఈటీలు, అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఈవోఆర్డీ సుమతి, ఎంఈవో 2 రమేష్‌బాబు, పాల్గొన్నారు.

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు
ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ తనఖాలో / ఛార్జ్‌లో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి. వాటిని సెక్యూర్డ్ క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు **తేది. 15.12.2023** ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

సింగరాయకొండ బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ రాజీవ్ చక్రవర్తి | సంప్రదించవలసిన ఫోన్ నెం.8210009857

1) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ గుండల విజయ భాస్కర్ రెడ్డి, తండ్రి. జి. వెంకటేశ్వర రెడ్డి**, డి.నెం 4-40, వెంకటేశ్వర కాలనీ, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101. 2) **శ్రీ అలవాల తిరుమల రెడ్డి, తండ్రి. సుధాకర్ రెడ్డి**, 4-58, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 3) **శ్రీ నల్లపుల రవి కుమార్, తండ్రి.** ఎన్. వెంకట సుబ్బయ్య డి.నెం.9-467, ఎ వి నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.
బకాయి మొత్తం : **తేది. 30.06.2023 నాటికి రూ.8,32,230.15 పై (అక్షరాల ఎనిమిది లక్షల ముప్పై రెండు వేల రెండు వందల ముప్పై రూపాయల పదిహేను పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

ఐటమ్ నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-రిజిస్ట్రేషన్ ఏరియా, సింగరాయకొండ మండలం, కనుమళ్ళ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.1, సర్వే నెం.380/1ఎ లోని విస్తీర్ణం 206.1 చ.గజములలోని ఖాళీ స్థలం **శ్రీ గుండల విజయ భాస్కర్ రెడ్డి, తండ్రి. జి. వెంకటేశ్వర రెడ్డి** గారి పేరున కలదు. హద్దులు : **తూర్పు** : మట్టినేని లక్ష్మయ్య గారి భూమి, విస్తీర్ణం 33 అడుగులు, **దక్షిణం** : ప్లాట్ నెం.2 యొక్క స్థలం, విస్తీర్ణం 58 అడుగులు, **పడమర** : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 33 అడుగులు, **ఉత్తరం** : ప్లాట్ నెం.20 యొక్క స్థలం, విస్తీర్ణం 58 అడుగులు.
ఐటమ్ నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-రిజిస్ట్రేషన్ ఏరియా, సింగరాయకొండ మండలం, కనుమళ్ళ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.2, సర్వే నెం.380/1ఎ లోని విస్తీర్ణం 141.33 చ.గజములలోని ఖాళీ స్థలం **శ్రీ గుండల విజయ భాస్కర్ రెడ్డి, తండ్రి. జి. వెంకటేశ్వర రెడ్డి** గారి పేరున కలదు. హద్దులు : **తూర్పు** : మట్టినేని లక్ష్మయ్య గారి భూమి, విస్తీర్ణం 24 అడుగులు, **దక్షిణం** : ప్లాట్ నెం.3 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అడుగులు, **పడమర** : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 24 అడుగులు, **ఉత్తరం** : ప్లాట్ నెం.1 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అడుగులు.

రిజర్వు ధర : రూ.12,50,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,25,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

2) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీమతి గుండవరపు లక్ష్మీ కాంతమ్మ, భర్త. జి. మాధవ రావు**, ఇ.నెం.24-3-51/2, దూబగుంట, కనిగిరి రోడ్డు, కందుకూరు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా-523105. 2) **శ్రీ అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి. ఎ. నారాయణ**, దూబగుంట, కనిగిరి రోడ్డు, కందుకూరు మండలం, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా-523105. 3) **శ్రీమతి తన్నీరు వెంకమ్మ, భర్త. టి. వెంకటేశ్వర్లు**, శ్రీరామ్ నగర్, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా-523101.
బకాయి మొత్తం : **తేది. 30.06.2023 నాటికి రూ. 16,38,062.17 పై (అక్షరాల పదహారు లక్షల ముప్పై ఎనిమిది వేల అరవై రెండు రూపాయల పదిహేడు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు
ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, ప్లాట్ నెం.35, సర్వే నెం.68/1 వద్ద గల 180 చ.గజముల విస్తీర్ణంలోని ఖాళీ నివాసయోగ్యమైన ప్లాట్ **శ్రీ అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి. ఎ. నారాయణ** గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : ప్లాట్ నెం.42 యొక్క స్థలం, విస్తీర్ణం 30 అడుగులు, **పడమర** : 25 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 30 అడుగులు, **ఉత్తరం** : ప్లాట్ నెం.36 యొక్క స్థలం, విస్తీర్ణం 54 అడుగులు, **దక్షిణం** : ప్లాట్ నెం.34 యొక్క స్థలం, విస్తీర్ణం 54 అడుగులు.

రిజర్వు ధర : రూ.5,30,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.53,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, ప్లాట్ నెం.35, సర్వే నెం.68/1 వద్ద గల 180 చ.గజముల విస్తీర్ణంలోని ఖాళీ నివాసయోగ్యమైన ప్లాట్ **శ్రీమతి తన్నీరు వెంకమ్మ, భర్త. టి. వెంకటేశ్వర్లు** గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : ప్లాట్ నెం.48 యొక్క స్థలం, విస్తీర్ణం 30 అడుగులు, **పడమర** : 25 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 30 అడుగులు, **ఉత్తరం** : ప్లాట్ నెం.36 యొక్క స్థలం, విస్తీర్ణం 54 అడుగులు, **దక్షిణం** : ప్లాట్ నెం.33 యొక్క స్థలం, విస్తీర్ణం 54 అడుగులు.

రిజర్వు ధర : రూ.5,30,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.53,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

3) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ కావల కోటేశ్వర రావు, తండ్రి.** కె. మాలకొండయ్య, డి.నెం.5-48, ఓలేటివారిపాలెం, ప్రకాశం జిల్లా-523118. 2) **శ్రీమతి పర్చినేని విజయమ్మ, భర్త. మల్లికార్జున రావు**, ఇ.నెం.17-1-22/ఎ, సింహాద్రి నగర్, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105.
బకాయి మొత్తం : **తేది. 30.06.2023 నాటికి రూ.9,85,350.90 పై (అక్షరాల తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల యాభై రూపాయల తొంభై పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు సబ్ రిజిస్ట్రేషన్, ఓలేటివారిపాలెం గ్రామం మరియు మండలం, 7వ వార్డు, సర్వే నెం.173/1 వద్ద గల 272.88 చ.గజముల విస్తీర్ణంలోని స్థలం మరియు ఖాళీ స్థలం, టిన్ షీట్ ఇల్లు మరియు నిర్మాణంతో గల **శ్రీమతి పర్చినేని విజయమ్మ, భర్త. మల్లికార్జున రావు** గారికి చెందినది. హద్దులు : **ఉత్తరం** : ప్లాట్ నెం.10 యొక్క స్థలం, **దక్షిణం** : సత్రా వెంకటేశ్వర్లు యొక్క స్థలం, **తూర్పు** : పంచాయితీ రోడ్డు, **పడమర** : ప్లాట్ నెం.14 యొక్క స్థలం.

రిజర్వు ధర : రూ.15,48,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,54,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

4) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ ముతరాల సుబ్బులు (సుబ్బయ్య), తండ్రి.** పెద్ద వెంకయ్య, టి పి కాలనీ, పొదలకూరు గ్రామం, గుడ్లూరు మండలం, ప్రకాశం జిల్లా-523291. 2) **శ్రీ మిరియం శ్రీనివాసులు, తండ్రి. ఎమ్. పాపయ్య**, ఇ.నెం.36-1-114, అంజయ్యపాలెం, ఒంగోలు మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా-523001. 3) **శ్రీమతి కాకుమాని కళ్యాణి, భర్త.** కె. నాగరాజు, ఇ.నెం.16-7-24, గుర్రంవారి పాలెం గ్రామం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105.
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ.13,13,589.18 పై (అక్షరాల పదమూడు లక్షల పదమూడు వేల ఐదు వందల ఎనభై తొమ్మిది రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు
ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, ఒంగోలు, ప్రస్తుతం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, నరసాపురం అగ్రహారం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, దక్షిణం వైపు భాగం, ప్లాట్ నెం.52, సర్వే నెం.19/7, 20/8, వద్ద గల 118.28 చ.గజముల విస్తీర్ణంలోని ఖాళీ నివాసయోగ్యమైన ప్లాట్ **శ్రీ మిరియం శ్రీనివాసులు, తండ్రి. ఎమ్. పాపయ్య** గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : 30 అడుగుల రోడ్డు, విస్తీర్ణం 18.6 అడుగులు, **పడమర** : కమిడి వెంకట స్వామి గారి భూమి, విస్తీర్ణం 18.6 అడుగులు, **ఉత్తరం** : కొల్లి కళ్యాణి యొక్క ప్లాట్ నెం.53 యొక్క ఆస్తి, విస్తీర్ణం 57.6 అడుగులు, **దక్షిణం** : ప్లాట్ నెం.52 యొక్క ఆస్తి, విస్తీర్ణం 57.7 అడుగులు.

రిజర్వు ధర : రూ.5,28,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.52,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, విక్కిరాలపేట రోడ్డు, ప్లాట్ నెం.130, సర్వే నెం.493, 494 వద్ద గల 173 చ.గజముల విస్తీర్ణంలోని ఖాళీ నివాసయోగ్యమైన ప్లాట్ **శ్రీమతి కాకుమాని కళ్యాణి, భర్త.** కె. నాగరాజు గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : రోడ్డు, విస్తీర్ణం 21 అడుగులు, **పడమర** : ప్లాట్ నెం.129, విస్తీర్ణం 31 అడుగులు, **ఉత్తరం** : ప్లాట్ నెం.131, విస్తీర్ణం 60 అడుగులు, **దక్షిణం** : కాలువ, విస్తీర్ణం 60 అడుగులు.

రిజర్వు ధర : రూ.6,84,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.68,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

5) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీమతి పువ్వాడి శ్రీదేవి, తండ్రి. శ్రీ పువ్వాడి ఓబయ్య**, ఇ.నెం.2-60, నలబాల పూడి గ్రామం, ఓలేటివారి పాలెం, ప్రకాశం జిల్లా-523116. 2) **శ్రీ పర్చినేని మల్లికార్జున రావు, తండ్రి.** ఎ. పిచ్చయ్య, ఇ.నెం.17-1-22/ఎ, సింహాద్రి నగర్, టొబాకో బోర్డ్ దగ్గర, కందుకూరు టౌన్, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా-523105.
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ.16,27,941.05 పై (అక్షరాల పదహారు లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల నలభై ఒక్క రూపాయల ఐదు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, ఓలేటివారిపాలెం గ్రామం మరియు మండలం, ఓలేటివారిపాలెం గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.10, 7వ వార్డు, సర్వే నెం.173/1 వద్ద గల 272.44 చ.గజముల విస్తీర్ణంలోని ఖాళీ నివాసయోగ్యమైన భూమి **శ్రీమతి పువ్వాడి శ్రీదేవి, తండ్రి. పువ్వాడి ఓబయ్య** గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : పంచాయితీ రోడ్డు, విస్తీర్ణం 47.6 అడుగులు, **పడమర** : ప్లాట్ నెం.11 యొక్క స్థలం, విస్తీర్ణం 46 అడుగులు, **ఉత్తరం** : ప్లాట్ నెం.9 పరిటాల వీరాస్వామి యొక్క స్థలం, విస్తీర్ణం 52.6 అడుగులు, **దక్షిణం** : ప్లాట్ నెం.16 పర్చినేని మల్లికార్జున రావు యొక్క స్థలం, విస్తీర్ణం 52.6 అడుగులు.

రిజర్వు ధర : రూ.15,46,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,54,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

6) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీమతి కిలారి శ్రీదేవి, భర్త:** కె రాంప్రసాద్, రామాలయం వీధి, వాగొల్లు గ్రామం, ఉలవపాడు మండలం, ప్రకాశం జిల్లా-523292. 2) **శ్రీ కిలారి రాంప్రసాద్, తండ్రి: వెంకటరామయ్య**, రామాలయం వీధి, వాగొల్లు గ్రామం, ఉలవపాడు మండలం, ప్రకాశం జిల్లా-523292. 3.**శ్రీ కడియాల శేషగిరి, తండ్రి : కె సుధాకరరావు**, ఇంటి నెం.3-73, వాగొల్లు, ఉలవపాడు, ప్రకాశం జిల్లా-523292.
బకాయి మొత్తం : **తేది.31.03.2023 నాటికి రూ.19,13,873.41 పై (అక్షరాల పంతొమ్మిది లక్షల పదమూడు వేల ఎనిమిది వందల డెబ్బై మూడు రూపాయల నలభై ఒక్క పైసలు మాత్రమే)** + వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, ఉలవపాడు మండలం, వాగొల్లు గ్రామం, శివాలయం గుడి దగ్గర, సర్వే నెం.312/3లో 426.00 చ.గజముల విస్తీర్ణం గల ఇంటి స్థలము మరియు నిర్మించబడిన ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి **శ్రీ కిలారి రాంప్రసాద్** గారి పేరున ఉన్నది. హద్దులు : **తూర్పు** : పల్లూరు నాగయ్య గారి సొంత గోడ మరియు మరొకరి వెంకటాచారి విస్తీర్ణం 67.8 అ., **దక్షిణం** : కాకు ఆదెయ్య గారి స్థలం విస్తీర్ణం 52.8 అ., **పడమర** : కొనుగోలుదారుని యొక్క స్థలము మరియు కుంకు వెంకట సుబ్బయ్య స్థలము కొంతమేర 75 అ., **ఉత్తరం** : పల్లూరు మాలకొండయ్య గారి స్థలం 65.3 అ.

రిజర్వు ధర : రూ.25,65,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,56,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.26,000/-

7) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ మేకల నరసింహం, తండ్రి : వెంకయ్య**, డి.నెం.1-20, పండి గ్రామం, కోలేటివారిపాలెం, ప్రకాశం జిల్లా-523118. 2.**శ్రీ మొనపాటి మాధవరావు, తండ్రి :** పిచ్చయ్య, 21-09, చవటపాలెం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523109
బకాయి మొత్తం : **తేది.31.03.2023 నాటికి రూ. 20,10,683.95 పై (అక్షరాల ఇరవై లక్షల పది వేల ఆరు వందల ఎనభై మూడు రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే)** + వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, ఎస్.నెం.68/1 లోని 726 చ.గజముల విస్తీర్ణంలో గల నివాసిత స్థలము మరియు దానిపైన ఉన్నటువంటి ఆస్తి **శ్రీ మొనపాటి మాధవరావు, తండ్రి :** పిచ్చయ్య గారి పేరున గల ఆస్తి హద్దులు : **తూర్పు** : టి వెంకటేశ్వర్లు గారి స్థలము, **దక్షిణం** : మద్ది వెంకట సుబ్బమ్మ మరియు ఇతరుల స్థలము, **పడమర** : ఎ నాగేంద్రరావు గారి స్థలం, **ఉత్తరం** : టి వెంకటేశ్వర్లు, మొనపాటి మాధవరావు మరియు ఎ నాగేంద్ర, ఉమ్మడి సొంత బజార్.

రిజర్వు ధర : రూ.11,03,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,10,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

8) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ బాపట్ల హరి ప్రసాద్, తండ్రి.** బాపట్ల ఆంజనేయులు, పెద్ద గొల్లపాలెం, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా-523101. 2) **శ్రీ నల్లపుల రవికుమార్, తండ్రి. వెంకట సుబ్బయ్య**, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ.10,56,066.13 పై (అక్షరాల పది లక్షల యాభై ఐదు వేల అరవై ఆరు రూపాయల పదమూడు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ఐటమ్ నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, కనుమళ్ల గ్రామ పంచాయితీ, ప్లాటు నెం.13, సర్వే నెం.380/1ఎ వద్ద 146.60 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి **శ్రీ నల్లపుల రవికుమార్, తండ్రి. వెంకట సుబ్బయ్య** గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : 20 అ.లు రోడ్డు-24 అ.లు **పడమర** : 20 అ.లు రోడ్డు-24 అ.లు **ఉత్తరం** : ప్లాటు నెం.14 యొక్క స్థలం - 55 అ.లు. **దక్షిణం** : ప్లాటు నెం.12 యొక్క స్థలం-55 అ.లు.
ఐటమ్ నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, కనుమళ్ల గ్రామ పంచాయితీ, ప్లాటు నెం.14, సర్వే నెం.380/1ఎ వద్ద 146.60 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి **శ్రీ నల్లపుల రవికుమార్, తండ్రి. వెంకట సుబ్బయ్య** గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : 20 అ.లు రోడ్డు - 24 అ.లు. **పడమర** : 20 అ.లు రోడ్డు - 24 అ.లు. **ఉత్తరం** : ప్లాటు నెం.15 యొక్క స్థలం - 55 అ.లు. **దక్షిణం** : ప్లాటు నెం.13 యొక్క స్థలం - 55 అ.లు.
ఐటమ్ నెం.3 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, కనుమళ్ల గ్రామ పంచాయితీ, ప్లాటు నెం.15, సర్వే నెం.380/1ఎ వద్ద 146.60 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి **శ్రీ నల్లపుల రవికుమార్, తండ్రి. వెంకట సుబ్బయ్య** గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : 20 అ.లు రోడ్డు - 24 అ.లు. పడమర : 20 అ.లు రోడ్డు - 24 అ.లు, ఉత్తరం : ప్లాటు నెం.16 యొక్క స్థలం - 55 అ.లు, దక్షిణం : ప్లాటు నెం.14 యొక్క స్థలం - 55 అ.లు.

రిజర్వు ధర : రూ.15,81,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,58,100/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-

9) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ చల్లా కృష్ణా రెడ్డి, తండ్రి. అంజి రెడ్డి**, 4-56, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523101. 2) **శ్రీ అలవల తిరుమల రెడ్డి, తండ్రి. సుధాకర రెడ్డి**, 4-58, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523101.
3) **శ్రీ గుండాల విజయ భాస్కర్, తండ్రి. వెంకటేశ్వర రెడ్డి**, ఇంటి నెం.4-40, వెంకటేశ్వర కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ.15,68,671.03 పై (అక్షరాల పదిహేను లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల డెబ్బై ఒక్క రూపాయల మూడు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ రెవిన్యూ మండలం, మూలగుంటపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.50/4,56/1 మరియు 57/1 లో 390 చ.గజముల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు ఏదైనా నిర్మాణం చేయుటతో సహా యావత్తు ఆస్తి **శ్రీ చల్లా కృష్ణా రెడ్డి, తండ్రి. అంజి రెడ్డి మరియు శ్రీ అలవల తిరుమల రెడ్డి, తండ్రి. సుధాకర రెడ్డి** గారి పేరున ఉన్నది. హద్దులు : **తూర్పు** : బజారు, **దక్షిణం** : ప్లాట్ నెం.56 లో స్థలం, **పడమర** : లింగా రెడ్డి ఆంజనేయ ప్రసాద్ రెడ్డి గారి స్థలం, **ఉత్తరం** : ప్లాట్ నెం.54 లో స్థలం.

రిజర్వు ధర : రూ.17,63,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,76,300/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-

10) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) :
1) **శ్రీమతి గంగవరపు కృష్ణవేణి, భర్త. జి.నరసారెడ్డి**, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
2) **శ్రీ గుండల విజయభాస్కర రెడ్డి, తండ్రి. జి.వెంకటేశ్వర రెడ్డి**, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ. 12,67,238.11 పై (అక్షరాల పన్నెండు లక్షల అరవై ఏడు వేల రెండు వందల ముప్పై ఎనిమిది రూపాయల పదకొండు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, మూలగుంటపాడు గ్రామం, 2వ లైన్, వెంకటేశ్వర గిరిజన కాలనీ, 4వ బ్లాకు, అసెస్‌మెంట్ నెం.198, డోర్ నెం.4-35, సర్వే నెం.40/2ఏ వద్ద 198.80 చ.గ.లు విస్తీర్ణం గల భూమి & ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనము **శ్రీమతి గంగవరపు కృష్ణవేణి, భర్త. జి. నరసారెడ్డి** గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : షేక్ మహబూబ్ గారి ఇల్లు-79.6 అ.లు, **పడమర** : కుమారి స్థలము-79.6 అ.లు, **ఉత్తరం** : రోడ్డు-22 అ.లు, **దక్షిణం** : గుండ్ల రామిరెడ్డి గారి ఇల్లు-22 అ.లు.

రిజర్వు ధర : రూ.13,05,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,30,500/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-

11) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ గంగవరపు నరసి రెడ్డి, తండ్రి.** పెంచల రెడ్డి, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం-523101. 2) **శ్రీ కోమట్ల రాజశేఖర్ రెడ్డి, తండ్రి. కోమట్ల కృష్ణా రెడ్డి**, 5-238/ఎ, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ దగ్గర, బైరాగిమఠం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 3) **శ్రీ కాకుమాని నాగరాజు, తండ్రి.** పెద వెంకట సుబ్బయ్య, 16-7-24, గుర్రం వారి పాలెం, కందుకూరు, ప్రకాశం జిల్లా.
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ.14,61,132.27 పై (అక్షరాల పద్నాలుగు లక్షల అరవై ఒక్క వేల నూట ముప్పై రెండు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు ఎస్ఆర్ఓ, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, సర్వే నెం.493 మరియు 494 లోని 270 చ.గజముల (ప్లాట్ నెం.175) విస్తీర్ణంలో గల నివాసిత స్థలము మరియు మరేదైన ఉన్నచో ఆస్తి **శ్రీ కాకుమాని నాగరాజు, తండ్రి.** పెద వెంకట సుబ్బయ్య గారి పేరున గల ఆస్తి. హద్దులు : **తూర్పు** : ప్లాట్ నెం.176/ఎ స్థలము, **దక్షిణం** : కాలువ, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం.174 స్థలము.

రిజర్వు ధర : రూ.12,04,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,20,400/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-

12) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) :
1) **శ్రీమతి గుండల రజని, భర్త. జి.విజయభాస్కర రెడ్డి**, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
2) **అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి. ఎ.నారాయణ**, దూబగుంట, కందుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-523105.
బకాయి మొత్తం : **తేది. 30.06.2023 నాటికి రూ.16,22,732.34 పై (అక్షరాల పదహారు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ముప్పై రెండు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, దూబగుంట ఏరియా, సర్వే నెం.81/18 వద్ద 289 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి **శ్రీ అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి. ఎ. నారాయణ** గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : గుండవరపు మాల్యాద్రి గారి స్థలము-61 అ.లు, **పడమర** : గొట్టిపాటి రమేష్ నాయుడు స్థలము-61.4 అ.లు, **ఉత్తరం** : 10 అడుగుల వెడల్పు బజారు-41 అ.లు, **దక్షిణం** : గుండవరపు మాల్యాద్రి గారి స్థలము - 47 అ.లు.

రిజర్వు ధర : రూ.18,78,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,87,800/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-

13) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) :
1) **శ్రీమతి కనమళ్లపూడి సరోజనమ్మ, భర్త : కె.పున్నారావు**, ఇంటి నెం.2-111, ట్రంక్ రోడ్డు, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా-523101.
2) **శ్రీ కొట్టే సాంబశివరావు, తండ్రి : కె.నరసింహ రావు**, ఇంటి నెం.1-88, పాత సింగరాయకొండ గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ.17,50,718.55 పై (అక్షరాల పదిహేడు లక్షల యాభై వేల ఏడు వందల పద్దెనిమిది రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, మూలగుంటపాడు గ్రామం, సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ దగ్గర, పట్టా నెం.80, 4వ వార్డు, సర్వే నెం.48 వద్ద 260 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు **శ్రీమతి కనమళ్లపూడి సరోజనమ్మ, భర్త. కె.పున్నారావు** గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : రోడ్డు, **పడమర** : పలివర్తి అప్పల రాజు మరియు ఇతరుల స్థలము, **ఉత్తరం** : కనమళ్లపూడి పున్నారావు గారి స్థలము, **దక్షిణం** : శ్యామల వెంకటేశ్వర్లు గారి స్థలము.

రిజర్వు ధర : రూ.15,80,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,58,000/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-

14) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) :
1) **శ్రీ కొట్టే సాంబశివరావు, తండ్రి.** కె.నారసింహారావు, ఇంటి నెం.1-88, పాత సింగరాయకొండ గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
2) **శ్రీమతి కనమళ్లపూడి సరోజనమ్మ, భర్త. కె.పున్నారావు**, ఇంటి నెం.2-111, ట్రంక్ రోడ్డు, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా-523101.
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ.13,96,893.13 పై (అక్షరాల పదమూడు లక్షల తొంభై ఆరు వేల ఎనిమిది వందల తొంభై మూడు రూపాయల పదమూడు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, మూలగుంటపాడు గ్రామం, సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ దగ్గర, పట్టా నెం.80, 4వ వార్డు, సర్వే నెం.48 వద్ద 255.127 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు **శ్రీమతి కనమళ్లపూడి సరోజనమ్మ, భర్త. కె.పున్నారావు** గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : రోడ్డు, **పడమర** : పి.అప్పల రాజు మరియు సత్యా సుబ్బారావు మరియు ఇతరుల స్థలము, **ఉత్తరం** : మద్దా సురేష్ గారి స్థలము, **దక్షిణం** : కనమళ్లపూడి సరోజనమ్మ గారి స్థలము.

రిజర్వు ధర : రూ.15,50,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,55,000/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-

15) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీమతి కుంచాల వెంకటరత్నం, భర్త. కోటేశ్వర రావు**, ఇంటి నెం.7-345, గోపాల్‌నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) **తన్నీరు వెంకటప్రతాప్, తండ్రి. వెంకటేశ్వర్లు**, ఇంటి నెం.7-378, శ్రీరామ్‌నగర్, వడ్డేపాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 3) **శ్రీ నల్లపుల రవికుమార్, తండ్రి.** వెంకట సుబ్బయ్య, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ. 16,04,249.57 పై (అక్షరాల పదహారు లక్షల నాలుగు వేల రెండు వందల నలభై తొమ్మిది రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే)** పైసలు మాత్రమే) తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, కొండముడుసుపాలెం గ్రామం, ప్లాటు నెం.193, సర్వే నెం.లు 87, 92/2ఎ, 90/2, 90/5, 90/7, 90/1, 90/4, 90/8, 90/3, 90/6, 86/1, 93/1, 93/2, 89 లు వద్ద 288.22 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి **శ్రీ నల్లపుల రవికుమార్, తండ్రి. కె.వెంకట సుబ్బయ్య** గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : ఇతరుల భూమి - 33 అ.లు, **పడమర** : 24 అ.లు వెడల్పు బజారు - 33 అ.లు, **ఉత్తరం** : ఇతరుల భూమి-79.9 అ.లు, **దక్షిణం** : ప్లాటు నెం.194 - 74.9 అ.లు.

రిజర్వు ధర : రూ.14,92,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,49,200/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-

కందుకూర్-2 బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ కె. గోపన్న | సంప్రదించవలసిన ఫోన్ నెం.8500055833

16) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ గొర్రెపాటి పూర్ణ చంద్ర శేఖర్ రెడ్డి, తండ్రి: కోటి రెడ్డి**, డి.నెం.3-50ఎ, లింగసముద్రం గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా. 2) **శ్రీమతి గొర్రెపాటి అరుణకుమారి, భర్త: శ్రీ గొర్రెపాటి పూర్ణ చంద్ర శేఖర్ రెడ్డి**, డి.నెం.3-50ఎ, లింగసముద్రం గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.
బకాయి మొత్తం : **తేది.01.09.2023 నాటికి రూ.27,83,513.59 పై (అక్షరాల ఇరవై ఏడు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల పదమూడు రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు, ఓవి రోడ్డు, హెచ్‌పి పెట్రోల్ బంక్ యొక్క వెనుక వైపు ఏరియా, ఓవి రోడ్డు ఏరియా, ప్లాట్ నెం.8, మహదేవపురం పంచాయితీ సర్వే నెం.505/2 వద్ద సాయి గ్రూప్ హౌస్ నందు 2వ అంతస్తులోని 970 చ.అ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.201, కార్ పార్కింగ్ ఏరియాతో సహా యావత్తు ఆస్తికు హద్దులు : **తూర్పు** : ప్లాట్ నెం.202, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం**: 9 అడుగుల వెడల్పు ఉమ్మడి వరండా, **పడమర** : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.6,62,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.66,200/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

17) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ నల్లమల్లి విజయకుమార్, తండ్రి. వెంకటేశ్వర్లు**, డి.నెం.1-8-73, వాసవి నగర్, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105. 2) **శ్రీమతి నల్లమల్లి వెంకట సుజాత, భర్త.** నల్లమల్లి విజయకుమార్ (సహ-ఋణగ్రహీత), డి.నెం.1-8-73, వాసవి నగర్, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105.3) **శ్రీ రాకేష్ మద్దాలి, తండ్రి. లక్ష్మీ నారాయణ (హామీదారు)**, డి.నెం.15-4-15, పెద్ద బజారు, వినాయక గుడి ప్రక్కన, కందుకూరు, ప్రకాశం జిల్లా.
బకాయి మొత్తం : **తేది.01.09.2023 నాటికి రూ.23,42,728.06 పై (అక్షరాల ఇరవై మూడు లక్షల నలభై రెండు వేల ఏడు వందల ఇరవై ఎనిమిది రూపాయల ఆరు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు, ఓవి రోడ్డు, హెచ్‌పి పెట్రోల్ బంక్ యొక్క వెనుక వైపు ఏరియా, ఓవి రోడ్డు ఏరియా, ప్లాట్ నెం.8, మహదేవపురం గ్రామ సర్వే నెం.505/2 వద్ద సాయి గ్రూప్ హౌస్ నందు 1వ అంతస్తులోని 970 చ.అ.ల విస్తీర్ణం గల భూమి నందు ప్లాట్ నెం.102 యొక్క యావత్తు ఆస్తికు **ఐటమ్ నెం.1 : ప్లాట్ నెం.102 యొక్క కార్పెట్ ఏరియా-789 చ.అ.లకు హద్దులు : ఉత్తరం** : 4 అడుగుల ఉమ్మడి వరండా, **తూర్పు** : ప్లాట్ నెం.103, **దక్షిణం**: ఓపెన్ టు స్కై **పడమర** : ప్లాట్ నెం.101. **ఐటమ్ నెం.2 : (అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా గల మొత్తం స్థలం 400 చ.గ.లకు హద్దులు : ఉత్తరం** : 18 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు** : ప్లాట్ నెం.11, **దక్షిణం** : గట్టమనేని సుబ్బారావు గారి స్థలం **పడమర** : 18 అడుగుల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.7,76,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.77,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

18) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ యెందూరి నరసింహం, తండ్రి.శేషయ్య**, విక్కిరాలపేట గ్రామం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105. 2) **శ్రీ మస్తాన శ్రీనివాసులు, తండ్రి.** నారాయణ, విక్కిరాలపేట గ్రామం, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా-523105. 3) **శ్రీ యెందూరి శ్రీనివాసులు, తండ్రి. నరసింహం**, విక్కిరాలపేట గ్రామం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105.
బకాయి మొత్తం : **తేది.01.09.2023 నాటికి రూ. 16,42,765.97 పై (అక్షరాల పదహారు లక్షల నలభై రెండు వేల ఏడు వందల అరవై ఐదు రూపాయల తొంభై ఏడు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా-523105, కందుకూరు మండలం, విక్కిరాలపేట గ్రామము యొక్క పోలేరమ్మ గుడి దగ్గర, వార్డు నెం.6 లో గల పట్టా నెం.84 ప్రకారం, సర్వే నెం.185 వద్ద ఉన్న 312 చ.గజముల విస్తీర్ణం గల నివాస భూమి & అందలి గ్రౌండ్ అంతస్తు-1672 చ.అ.లు & మొదటి అంతస్తు 1572 చ.అ.లుతో గల ఆర్.సి.సి. రూఫ్ భవనము ఆస్తి హద్దులు : **తూర్పు** : గల్లా బ్రహ్మయ్య యొక్క స్థలం, **పడమర** : గవర్నమెంటు డొంక, **ఉత్తరం** : బాట, **దక్షిణం** : యెందూరి నరసింహం మరియు ఇతరుల యొక్క ఉమ్మడి భూమి.

రిజర్వు ధర : రూ.30,16,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,01,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.31,000/-

19) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ బత్తిన ట్రాక్స్, ప్రొప్రయిటర్ : **శ్రీమతి బత్తిన ప్రసన్న, భర్త. వి. అశోక్ బాబు**, సర్వే నెం.234, కనిగిరి రోడ్డు, కందుకూరు, ప్రకాశం జిల్లా. 2) **శ్రీమతి బత్తిని ప్రసన్న, భర్త. వి. అశోక్ బాబు**, 1-21-3, అనంత సాగరం, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105. 3) **శ్రీ బత్తిని అశోక్ బాబు, తండ్రి. వి. నరసింగరావు**, 1-21-3, అనంత సాగరం, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105. 4) **శ్రీ పోలినేని కోటేశ్వర రావు, తండ్రి. బ్రహ్మయ్య**, 1-121, నారిశెట్టి వారి పాలెం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105.
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ. 12,72,964.03 పై (అక్షరాల పన్నెండు లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల అరవై నాలుగు రూపాయల మూడు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, అనంత సాగరం గ్రామం, సర్వే నెం.172, అసెస్‌మెంట్ నెం.178, డి.నెం.1-21-3 వద్ద ఉన్న 240 చ.గజముల మరియు అందుగల భవనము 878 చ.అ.లు (ప్లాను ప్రకారం) యావత్తు ఆస్తి **శ్రీ బత్తిని అశోక్ బాబు, తండ్రి. వి. నరసింగరావు** గారికి చెందినది. హద్దులు : **ఉత్తరం** : ఉమ్మడి దారి, **తూర్పు** : ఉప్పు మాలకొండయ్య గారి ఇంటి ప్రహరీ గోడ, **దక్షిణం** : బత్తిన మాల్యాద్రి గారి స్థలం, **పడమర** : పంచాయితీ రోడ్.

రిజర్వు ధర : రూ.22,46,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,24,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.23,000/-

20) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) :
1) మెస్సర్స్ రాధాకృష్ణ వర్మీచర్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రొప్రయిటర్ : **శ్రీ కుమ్మర శ్రీనివాసులు**, మెయిన్ రోడ్డు, అనంతసాగరం (గ్రా), కందుకూరు (మం), ప్రకాశం జిల్లా-523105.
2) **శ్రీ కుమ్మర శ్రీనివాసులు, తండ్రి.** కుమ్మర నారయ్య, పాత ఉప్పలూరు గ్రామం, చింతలదేవి పోస్ట్, కొండాపురం మండలం, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా.
3) **శ్రీ వేగ కోటేశ్వర రావు, తండ్రి.** వెంకట కృష్ణయ్య, ఇ.నెం.19-2-99, కాళిదాసు వారి వీధి, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105.
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ. 12,72,964.03 పై (అక్షరాల పన్నెండు లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల అరవై నాలుగు రూపాయల మూడు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, యర్రా వడ్డిపాలెం, వార్డు నెం.16, బ్లాక్ నెం.6, సర్వే నెం.లు 865/1ఎ1ఎ2ఎ1లో, డి.నెం.16-6-9లో ఉన్న 64.11 చ.గజముల నివాస స్థలం యావత్తు ఆస్తి **శ్రీ కుమ్మర శ్రీనివాసులు** గారికి చెందినది. హద్దులు : **ఉత్తరం** : వై. విశ్వ యల్లమంద గారి ఎనిమి ఇంటి గోడ-38.8 అ., **దక్షిణం** : కోలల కృష్ణా రావు గారి ఇంటి గోడ-38.8 అ., **తూర్పు** : బి బాల ఆంజనేయులు గారి స్థలం-15 అ., **పడమర** : మున్సిపాలిటీ రోడ్.

రిజర్వు ధర : రూ.7,80,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.78,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

అద్దంకి బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ జె. బాలాజీ | సంప్రదించవలసిన ఫోన్ నెం.7893535664

21) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ తైపు వెంకట రెడ్డి, తండ్రి. చిన వెంకట రామి రెడ్డి**, 402, వై.ఎస్.ఆర్ అపార్ట్‌మెంట్స్, కలవకూరు రోడ్డు, అద్దంకి, బాపట్ల జిల్లా, ఆం.ప్ర-523201. 2) **శ్రీ బిళ్లం వెంకట కృష్ణా రెడ్డి**, వై.ఎస్.ఆర్ అపార్ట్‌మెంట్స్, కలవకూరు రోడ్డు, అద్దంకి, బాపట్ల జిల్లా, ఆం.ప్ర-523201.
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ.6,39,514.54 పై (అక్షరాల ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల పద్నాలుగు రూపాయల యాభై నాలుగు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : బాపట్ల జిల్లా, అద్దంకి నగర పంచాయితీ & మండలం, ఉత్తర అద్దంకి, కలవకూరు రోడ్డు, దగ్గరలో గల డి.నెం.1-96, ప్లాట్ నెం.4,5,16 & 17, సర్వే నెం.264, 266 కు సమానమైన సబ్ డివిజన్ సర్వే నెం.264/2, 266/1ఎ వద్ద గల 804.48 చ.గజముల విస్తీర్ణం గల స్థలంలోని 40.22 చ.గజముల అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల వై.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్ నందు (ప్లింత్ ఏరియా 1380 చ.అ.లు కామన్ వరండాతో కలిపి) 4వ అంతస్తులోని నివాసయోగ్యమైన ప్లాట్ నెం.402 **శ్రీ తైపు వెంకట రెడ్డి** గారికి చెందినది. హద్దులు : **ఉత్తరం** : వరండా, **తూర్పు** : ప్లాట్ నెం.401, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : మెట్లు.

రిజర్వు ధర : రూ.24,69,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,46,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-

కొరు-ఉప్పలపాడు బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ జి. తులసీరామ్ | సంప్రదించవలసిన ఫోన్ నెం.9490597625

22) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ అను రెడీమేడ్ గార్మెంట్స్ ప్రొప్రయిటర్ : **శ్రీమతి కరవేటి సునీత**, షాప్ నెం.4-115/4, మద్దులూరు రోడ్డు, కొండపి, ప్రకాశం జిల్లా. 2) **శ్రీమతి కరవేటి సునీత, భర్త. రంగయ్య**, డి.నెం.2-61, కొండపి గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర 3) **శ్రీ కరవేటి రంగయ్య, తండ్రి.** రమణయ్య, డి.నెం.2-61, కొండపి గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : **తేది.30.04.2023 నాటికి రూ. 14,22,394.74 పై (అక్షరాల పద్నాలుగు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల తొంభై నాలుగు రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కొండపి గ్రామం & మండలం, డోర్ నెం.2-61, సర్వే నెం.116 మరియు 117/1 వద్ద 202 చ.గజముల లేదా 169.68 చ.మీటర్ల విస్తీర్ణం గల భూమి & నివాసయోగ్యమైన భవనం (ప్లింత్ ఏరియా 487.50 చ.అ.లు) అన్ని అనుబంధిత హక్కులతో గల యావత్తు ఆస్తి యజమాని **శ్రీమతి కరవేటి సునీత, భర్త. రంగయ్య** గారికి చెందినది. హద్దులు : **ఉత్తరం** : బజారు, **తూర్పు** : బజవాడి సోమయ్య గారి ఇల్లు మరియు బజారు, **దక్షిణం** : కుమ్మర రమణయ్య గారికి చెందిన స్థలం, **పడమర** : దామరమడుగు నాగేశ్వర రావు గారి ఇంటి స్థలం.

రిజర్వు ధర : రూ.14,75,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,47,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

రావినూతల బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ బి.జయపాల్ రెడ్డి | సంప్రదించవలసిన ఫోన్ నెం.9010699165

23) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1.మెస్సర్స్ సాయి రమణ షీప్ ఫామ్స్, ప్రొప్రైటర్ : **శ్రీ సంకు వెంకట రమణ, తండ్రి : శ్రీ మధుసూదనరావు**, డి.నెం.4-4-166, 5/2వ లైను, చంద్రమౌళీనగర్, కీర్తి టవర్స్ ఎదురుగా, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.పిన్ కోడ్-522007. 2. **శ్రీ సంకు వెంకట రమణ, తండ్రి : శ్రీ మధుసూదనరావు**, డి.నెం.4-4-166, 5/2వ లైను, చంద్రమౌళీనగర్, కీర్తి టవర్స్ ఎదురుగా, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.పిన్ కోడ్-522007. 3. **శ్రీమతి సంకు ఉమాదేవి, భర్త: శ్రీ సంకు వెంకట రమణ**, డి.నెం.4-4-166, 5/2వ లైను, చంద్రమౌళీనగర్, కీర్తి టవర్స్ ఎదురుగా, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.పిన్ కోడ్-522007
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ.50,98,453.29 పై (అక్షరాలా యాభై లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల యాభై మూడు రూపాయల ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ఆంధ్రప్రదేశ్, గుంటూరు, చంద్రమౌళీ నగర్, డి.నెం.4-4-166, 5/2 లో ఉన్న 100 చ.గజముల విస్తీర్ణం గల నివాస యావత్తు ఆస్తి **శ్రీ సంకు వెంకట రమణ** గారి పేరున ఉన్నది. (2248/2011, డీడ్ తేది.26.02.2011 ప్రకారం ఆస్తి వివరములు)
హద్దులు: **ఉత్తరం** : ప్రగతి అపార్ట్‌మెంట్ వారి ప్రహరీ గోడ, **దక్షిణం** : మున్సిపల్ రోడ్డు, **తూర్పు** : టి ఎస్ ఓ వి ప్రభావతి గారి ఆస్తి, **పడమర** : సంకు నాగార్జున రావు గారికి చెందిన ఆస్తి.

రిజర్వు ధర : రూ.55,86,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.5,58,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.56,000/-

కోర్టు స్ట్రీట్ బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ బి. శ్రీనివాస రావు | సంప్రదించవలసిన ఫోన్ నెం. 9494346101

24) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) **శ్రీ కాజా పవన్ కుమార్, తండ్రి. కాజ శంకరరావు**, డి.నెం.37-1-409/12, కొత్త డి.నెం.26-43-142, ప్లాట్ నెం.302, లాస్య ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, భాగ్యనగర్, 4వ లైను, 6వ క్రాస్ రోడ్, ఒంగోలు-523001. ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2) **శ్రీ కాజా శ్రీ అఖిలక్ష్మి ప్రసన్న, భర్త. పవన్ కుమార్**, డి.నెం.37-1-409/12, కొత్త డి.నెం.26-43-142, ప్లాట్ నెం.302, లాస్య ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, భాగ్యనగర్, 4వ లైను, 6వ క్రాస్ రోడ్, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. సహ-పూచీదారులు : **శ్రీ నాగం సత్యనారాయణ, తండ్రి. బ్రహ్మానందం**, డి.నెం.34-1-34, ఏనుగు చెట్టు దగ్గర, అప్పర వారి వీధి, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
బకాయి మొత్తం : **తేది.31.03.2023 నాటికి రూ.25,66,026.35 పై (అక్షరాల ఇరవై ఐదు లక్షల అరవై ఆరు వేల ఇరవై ఆరు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, ఒంగోలు, 6వ క్రాస్ రోడ్డు, భాగ్యనగర్, 4వ లేన్, డి.నెం.37-1-409/12ఎ దగ్గర, బ్లాక్ నెం.3, వార్డు నెం.6, సర్వే నెం.7, అప్పరపాడు గ్రామం వద్ద గల మొత్తం విస్తీర్ణం 435.55 చ.గజములలోని 43.50 చ.గజముల అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న "లాస్య ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ నందు 2వ అంతస్తులోని నివాసయోగ్యమైన ప్లాట్ నెం.302 **శ్రీ కాజా పవన్ కుమార్** గారికి చెందినది. **మొత్తము స్థలం హద్దులు : తూర్పు** : ముసుగంటి జోసెఫ్ మోజెస్ వారి ఆస్తి-56 అ.లు, **దక్షిణం** : కటారి వెంకటసుబ్బయ్య గారి ఆస్తి-70 అ.లు, **పడమర** : 40 అ.లు వెడల్పు రోడ్-56 అ.లు, **ఉత్తరం** : ముసుగంటి సాంబశివరావు గారి ఆస్తి-70 అ.లు. **ఫ్లాట్ హద్దులు : తూర్పు** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : వరండా, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.32,82,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,29,000/- | బిడ్ పెంపుదల : రూ.33,000/-

(మిగతా 11వ పేజీలో)

జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమం

● ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

మేదరమెట్ల (అద్దంకి రూరల్): జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, ఏపీ శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. శనివారం మండలంలోని రావినూతల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఘనత ఒక్క జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఇంటింటా బుక్‌లెట్ అందజేసి సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు అబద్దాలతో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఏం చేశారో కూడా చెప్పుకోలేని దుస్థితిలో టీడీపీ ఉందన్నారు. ప్రజలు గుర్తుపెట్టుకునేలా ఏ ఒక్క పథకం అమలు చేయలేదని విమర్శించారు. అదే మా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నవరత్నాల పథకాలు అమలు చేసి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిన చరిత్ర అని గొప్పగా చెప్పుకుంటున్నామని తెలిపారు. కావున ఇవన్నీ మళ్లీ కొనసాగాలంటే మరలా ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకోవాలని లబ్ధిదారులకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, ఎంపీపీ, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్‌లు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

29న మున్సిపల్ సాధారణ సమావేశం

అద్దంకి రూరల్: ఈనెల 29 బుధవారం అద్దంకి మున్సిపల్ సాధారణ సమావేశంలో కౌన్సిల్ సమావేశంలోని ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులందరూ హాజరు కావాలని ఆమె కోరారు.

కార్తీకంలో పుణ్యక్షేత్రాల దర్శనం

● పంచారామాలకు ప్రత్యేక బస్సులు



చీరాల అర్బన్: కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలను సందర్శించే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. 'పంచారామ క్షేత్రదర్శిని' పేరిట పంచారామాలకు, శ్రీశైలం, శబరిమలకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. చీరాల డిపో నుంచి పంచారామాలకు ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను అందుబాటులో ఉంచినట్లు డిపో మేనేజర్ జె.శ్యామల తెలిపారు. ఈనెల 26, డిసెంబర్ 3,10 తేదీల్లో పంచారామాలైన అమరారామం (అమరావతి), సోమారామం (భీమవరం), క్షీరారామం (పాలకొల్లు), ద్రాక్షారామం (ద్రాక్షారామం), కుమారరామం (సామర్లకోట) ప్రాంతాలకు ఒకోరోజులో దర్శనం చేసుకునేందుకు పంచారామ దర్శిని పేరిట ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. నిర్ణయించిన తేదీల్లో ఆదివారం రాత్రి 8గంటలకు డిపో నుంచి బస్సులు బయలుదేరి సోమవారం సాయంత్రం వరకు శైవ క్షేత్రాలకు భక్తులకు తీసుకెళ్తారు. దర్శనం అనంతరం అదే రోజు రాత్రి 8గంటలకు తిరిగి డిపోకు చేరుతాయి. భక్తులు కోరిన మేరకు అదనపు బస్సులను నడిపేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

టిక్కెట్ ధరలు ఇలా..

చీరాల డిపో నుంచి పంచారామాలకు ఎక్స్‌ప్రెస్ సర్వీసుకు పెద్దలకు రూ.1035, పిల్లలకు రూ.795, అల్ట్రా డీలక్స్ పెద్దలకు రూ.1315, పిల్లలకు రూ.1005, సూపర్ లగ్జరీ సర్వీసుకు పెద్దలకు రూ.1375, పిల్లలకు రూ.1035, ప్రతి టిక్కెట్‌పై రూ.20 రిజర్వేషన్ చార్జి ఉంటుంది. శైవ క్షేత్రాలకు కార్తీక మాసంలో శ్రీశైలం, భైరవకోన, మహానంది వంటి పుణ్యక్షేత్రాలకు కూడా అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ చీరాల డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడుపనున్నారు. వివరాలకు 73828 89757, 73828 88959 నంబర్లకు సంప్రదించవచ్చు.

> **పంచారామ దర్శినిని సద్వినియోగం చేసుకోవాలి..**
>
> పంచారామాలకు ప్రత్యేక ప్యాకేజీతో ఏర్పాటు చేసిన బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి. తక్కువ చార్జీలతో సురక్షితంగా పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేశాం. బస్టాండ్‌లోని రిజర్వేషన్ కౌంటర్లలో టిక్కెట్‌లను ముందస్తుగా రిజర్వ్ చేసుకోవచ్చు. అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి.
>
> – జే శ్యామల, డిపో మేనేజర్, చీరాల

ఎన్‌సీసీతో విద్య, ఉద్యోగావకాశాలు మెండు


బహుమతులు ప్రదానం చేస్తున్న కల్నల్ సునీల్ గౌతం దంపతులు


వలపర్లలో మాట్లాడుతున్న హెచ్‌ఎం వెంకటేశ్వరరావు

మార్టూరు: పాఠశాల దశలో విద్యార్థులు ఎన్‌సీసీలో శిక్షణ పొందటం వలన క్రమశిక్షణతో పాటు సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగడానికి దోహద పడుతుందని 23వ ఎన్‌సీసీ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్ గౌతం అన్నారు. వలపర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా గత వారం రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన పలు ఆటల పోటీల విజేతలకు ఆయన సతీసమేతంగా బహుమతి ప్రదానం చేశారు. ఇటీవల పాఠశాలకు చెందిన నవ్య, మధులత, మోక్షజ్ఞ క్రీడాకారులు రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలో పాల్గొన్న సందర్భంగా ఎన్‌సీసీ ఉపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు ఒక్కొక్కరికి రూ.1116 నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం నిర్మల, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేటపాలెం: ఎన్‌సీసీతో విద్యార్థులకు విద్యా, ఉద్యోగావకాశాలు మెండుగా లభిస్తాయని హెచ్ ఎం బీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఎన్‌సీసీ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు కిలోల కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఎన్‌సీసీ ఆవిర్భావం, ఉపయోగాలపై వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

కారంచేడు: నిధుల దుర్వినియోగంపై విచారణ అధికారులు విచారణ ప్రారంభించారు. మండల కేంద్రం కారంచేడు గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై అక్టోబర్ 6వ తేదీన ప్రజాదర్బార్‌లో వార్డు మెంబర్ పీ ఆదిలక్ష్మి నుంచి వచ్చిన ఫిర్యాదుతో బాపట్ల డీపీవో స్పందించారు. చీరాల డివిజన్ పంచాయతీ అధికారిని విచారణ అధికారిగా నియమించి విచారణ చేయాలని ఆదేశాలున్నాయి. దీంతో డిసెంబర్ 1వ తేదీన కారంచేడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు నిధుల దుర్వినియోగం సమయంలో ఇక్కడ విధుల నిర్వహణలో ఉన్న 18 మంది అధికారులు, సిబ్బంది, శానిటరీ మేస్త్రీలు, కాపలాదారులు, ఇతరులకు నోటీసులు జారీ అయ్యాయి. నోటీసులు అందిన ప్రతి ఒక్కరూ తప్పకుండా మీ వద్ద ఉన్న సమాచారంతో హాజరుకావాలని చీరాల డివిజన్ పంచాయతీ అధికారి నోటీసులు ఇచ్చారు.

ప్రతిభామూర్తుల కార్యక్రమం నేడు

అద్దంకి: పట్టణంలోని చిన్ని శాంతయ్య సేవా సదన్‌లో ఆదివారం సాయంత్రం 6 గంటలకు రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రతిభామూర్తులు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పీసీ హెచ్ కోటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో సినీ నేపథ్య గాయని జిక్కి, ఇటీవల మరణించిన సినీ నటుడు చంద్రమోహన్ గారి సినీ ప్రస్థానం గురించి సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసభకు సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు హాజరు కావాలని కోరారు.

ఆలయంలో ఆమంచి ప్రత్యేక పూజలు


అయ్యప్ప భక్తులకు సద్ది ప్రారంభిస్తున్న ఆమంచి

మార్టూరు: పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మండల కేంద్రం మార్టూరులో శనివారం అయ్యప్ప భక్తులకు సద్ది ప్రారంభించారు. స్థానిక బలరాం కాలనీలోని రుక్మాభాయి సమేత పాండురంగ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆమంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అయ్యప్ప భక్తులు కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సద్ది ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ సకల ఆంజనేయులు, ఉప సర్పంచ్ కాకోలు రామారావు పాల్గొన్నారు.

పొదుపు గ్రూపులు ఆర్థికవృద్ధి చెందేలా చర్యలు

చీరాల టౌన్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అందిస్తున్న రుణాలను పొదుపు మహిళలు సక్రమంగా వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంతి పథకం ఏపీఎం సుబ్బారావు సూచించారు. శనివారం మండలంలోని బుర్లవారిపాలెంలోని స్త్రీశక్తి భవనంలో వైఎస్సార్ కాంతి పథకం మండల సమాఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని, వివిధ వ్యాపారాలు, సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న సభ్యుల జీవనోపాధిని పెంచేలా పొదుపు సంఘాల ఏపీఎంలు, అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రూపుల వివరాలు ఆర్థిక ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రూపు విధిగా మొక్కలు నాటి సంరక్షణ చేయడంతో పాటుగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి గ్రూపు తీసుకున్న రుణాలను కేవలం స్వయం సహకారం పెంపొందించుకునే సంస్థలను ఏర్పాటు చేసుకుని అభివృద్ధి సాధించాలన్నారు. గ్రామ సంఘాలు ప్రతినెలా సమావేశాలను నిర్వహించుకొని సంఘం అభివృద్ధికి అధికారులు, లీడర్లు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు, సీసీ, సీవీలు పాల్గొన్నారు.

పర్చూరులో కుక్కల స్వైర విహారం

● ఐదుగురిని తీవ్రంగా గాయపరిచిన కుక్కలు
● ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు


పర్చూరు వీధుల్లో స్వైర విహారం చేస్తున్న కుక్కలు


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

పర్చూరు (చినగంజాం): పర్చూరులో కుక్కల బెడద తీవ్రతరమైంది. వీధుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతూ స్వైర విహారం చేస్తున్నాయి. వీధుల్లో తిరుగుతున్న ప్రతి ఒక్కరిని వెంబడించి గాయపరుస్తున్నాయి. దాంతో ప్రజలు ఇంటి నుంచి వీధిలోకి రావాలంటే భయపడిపోతున్నారు. ఒక్క శనివారం రోజునే పర్చూరులో ఓ చిన్నారితో సహా నలుగురు వ్యక్తులను, నాగులపాలెంలో మరో వ్యక్తిని కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. పర్చూరులో శనివారం బ్రిడ్జిపై నడచి వస్తున్న పఠాన్ అబ్దుల్ నబీ అనే వ్యక్తిని తీవ్రంగా గాయపరచింది. స్థానిక వృద్ధుల ఆశ్రమం నుంచి బయటికి వచ్చిన ఆంజనేయులు అనే వృద్ధుడిని పిచ్చికుక్క శనివారం ఉదయం గాయపరచింది. ఎర్రంవారిపాలెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మందుల కోసం అని పర్చూరు వచ్చి కుక్క కాటుకి గురయ్యాడు. ఇందిరా కాలనీలో ఆరుబయట ఆడుకుంటున్న చిన్నారి నేహాస్ బోయల్‌ను కుక్క మీద పడి కరచింది. నాగులపాలెం గ్రామంలో ఇంటి నుంచి బయటికి వచ్చిన రాజారావు అనే వృద్ధుడిని కుక్క తీవ్రంగా గాయపరచింది. గాయపడిన వారిని హుటాహుటిన పర్చూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రధాన కూడళ్లలో కుక్కలు సంచరిస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రజలను కుక్కల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

శరవేగంగా పురాణ కాలక్షేప మండపం నిర్మాణం


నిర్మాణం పూర్తిచేసుకున్న మండపం

అద్దంకి: దక్షిణా కాశిగా పేరుగాంచిన మణికేశ్వరంలోని మల్లీశ్వరస్వామి దేవస్థానంలో వివిధ రకాల నిర్మాణాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. వివిధ పర్వదినాల సమయాల్లో పురాణ కాలక్షేపం చేయించడానికి అనువైన మండపం లేక పోవడంతో ప్రత్యేక మండపాన్ని ఆలయ వెనుక భాగంలోని ఖాళీ స్థలంలో నిర్మించ తలపెట్టారు. దాతలు సహకరించడంతో రూ.17 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం 75 శాతం పనులు పూర్తయ్యాయి. మరికొద్ది రోజుల్లో ఈ మండపం అందుబాటులోకి రానుంది. అదే విధంగా గుండ్లకమ్మ నదిలో కార్తీక స్నానాలు ఆచరించే భక్తుల కోసం ప్రత్యేక స్నాన ఘట్టాలు, ఆలయంలో క్యూలైన్లు ఏర్పాటు చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి ఆలయానికి రానున్న భక్తుల కోసం ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న డీపీఎం వాణిశ్రీ

వేటపాలెం: ప్రతి గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ డీపీఎం వీరగాని వాణిశ్రీ పేర్కొన్నారు. మండల పరిధిలోని దేశాయిపేట–4 రైతు భరోసా కేంద్రంలో జిల్లా స్థాయి ప్రకృతి వ్యవసాయంపై సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. డీపీఎం మాట్లాడుతూ ప్రస్తుతం మండల పరిధిలో జరుగుతున్న ఆర్బీకేలకు అదనంగా మరికొన్ని ఆర్బీకేలను అనుసంధానం చేసుకొని ప్రకృతి వ్యసాయం ఎక్కువ మంది రైతులు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏఓ ఐ కాశీవిశ్వనాథ్ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా డీపీఎంయూ సిబ్బంది, ఎంటీలు, 13 మండలాల క్యాడర్, వీఏఏ సెరాన్‌రాజ్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు బీ డబుల్ ప్లస్ గ్రేడ్

అద్దంకి: కట్టా రామకోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ అండ్‌పీజీ కళాశాలకు నాక్ బీ డబుల్ ప్లస్ గ్రేడ్‌గా గుర్తింపునిచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీ మోహన రావు చెప్పారు. శనివారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటీవల నాక్ బృందం కళాశాలను సందర్శించి నివేదికను తయారు చేసి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ నివేదిక ప్రకారం కళాశాలకు బీ డబుల్ ప్లస్ గ్రేడ్ ఇస్తూ లేఖ తమకు అందినట్లు చెప్పారు. ఇది ఏ గ్రేడ్‌కు దగ్గరగా ఉన్న గ్రేడ్ అని, ఐదేళ్ల పాటు ఈ గ్రేడ్‌లో కళాశాల కొనసాగుతుందన్నారు. కళాశాలకు అటానమస్ వచ్చే అవకాశం ఉందని చెప్పారు. కళాశాలలో ఉన్న వసతులు, బోధనా పఠనా సామర్థ్యాల పరంగా నాక్ ఈ గ్రేడ్ కళాశాలకు ఇచ్చినట్లు చెప్పారు. ముందు ఏ గ్రేడ్ సాధించే విధంగా ముందుకు సాగుతామన్నారు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం



వేటపాలెం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం పందిళ్లపల్లి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను ఎస్సై జీ సురేష్ పట్టుకొని స్టేషన్‌కి తరలించారు. బైపాస్ రోడ్డు గుండా ఇసుక ట్రాక్టర్లను తరలిస్తుండగా ఎస్సై ఆపి అనుమతి పత్రాలు అడగ్గా లేవని తేలడంతో స్టేషన్‌కి తరలించారు. డ్రైవర్లను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.